కల్వర్టు మరమ్మతులకు కృషి చేస్తా.. : రేగా కాంతారావు



పర్ణశాల : సీతయ్య చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న రేగా కాంతారావు

దుమ్ముగూడెం, సెప్టెంబర్ 23: దుమ్ముగూడెం మండలంలో మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు సోమవారం పర్యటించారు. మండల పరిధిలోని అచ్యుతాపురంలో గిరిజన నాయకుడు సోందే మల్లుదొర సతీమణి అనారోగ్యంతో మృతిచెందగా నివాళులర్పించారు. తిరిగి వస్తుండగా లక్ష్మీనగరం–అచ్యుతాపురం రహదారి వరదలకు కొట్టుకుపోయి ప్రమాదకరంగా మారిన కల్వర్టును రేగా పరిశీలించారు. ప్రతి ఏడాది వరదల సమయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానిక ప్రజలు ఆయనకు వివరించారు. స్పందించిన రేగా ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి కల్వర్టుకు మరమ్మతులు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి, మండల కార్యదర్శి కణితి రాముడు, మాజీ ఎంపీపీ రేసు లక్ష్మి, కామేశ్వరరావు, ఎండీ.జానీపాషా, జోగా వెంకటరమణ, దామెర్ల శ్రీనివాస్, మోతుకూరి శ్రీకాంత్, పొడియం సుబ్బారావు, లంకా శివ ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

పర్ణశాల, సెప్టెంబర్ 23: మండలంలోని పర్ణశాలలో బీఆర్ఎస్ రైతు కమిటీ అధ్యక్షుడు జోగా బుజ్జి సోదరుడు సీతయ్య అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందాడు. సోమవారం పర్ణశాలలోని వారి స్వగృహానికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు వెళ్లి మృతదేహంపై పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. అన్నె సత్యనారాయణ మూర్తి, కణితి రాముడు, రేసు లక్ష్మి, తునికి కామేశ్వరరావు, ఎండీ జానీపాషా, జోగా వెంకటరమణ, దామెర్ల శ్రీనివాస్, మోత్కూరి శ్రీకాంత్, కొండపల్లి నరేంద్ర, పొడియం సుబ్బారావు, నర్సింహారావు, రామకృష్ణ, శివ, కృష్ణ, భూపతిరావు, శ్రీను, బుయని వంశీ, కిరణ్, రామకృష్ణ పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి : ఎమ్మెల్యే పాయం

క్రీడలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పాయం

సారపాక, సెప్టెంబర్ 23: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం ఆయన బూర్గంపహాడ్ మండలంలో విస్తృతంగా పర్యటించారు. ముందుగా బూర్గంపహాడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, పాఠశాలలో ఏర్పాటు చేసిన జోనల్ స్థాయి క్రీడలను ప్రారంభించారు. క్రీడాకారులు ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయి క్రీడలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్‌సెంటర్(సీహెచ్‌సీ)ని సందర్శించి ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్యసేవలపై ఆరా తీశారు. అనంతరం సంజీవరెడ్డిపాలెం, తాళ్లగొమ్మూరులో పలు కుటుంబాలను పరామర్శించారు. మోతే పట్టీనగర్‌లో సీసీ రోడ్డు, నూతన పంచాయతీ కార్యాలయ భవనాన్ని, ఇరవెండిలో సీసీ రోడ్డును ప్రారంభించారు. మోతే పట్టీనగర్‌లో వీరభద్రుని ఆలయాన్ని సందర్శించారు. తహసీల్దార్ ముజాహిద్, ఎంపీడీవో జమలారెడ్డి, ఎంపీవో సునీల్‌శర్మ, ఐకేపీ ఏపీఎం నాగార్జున, పంచాయతీరాజ్ డీఈ పొదెం వెంకటేశ్వర్లు, ఏఈ చారి, కళాశాల ప్రిన్సిపాల్ చిన్యా, క్రీడల జోనల్ కన్వీనర్ రవీలాదేవి, ఎంఈవో సమ్మయ్య, మండల నాయకులు పాల్గొన్నారు.

చెక్కులు అందజేత

చెక్కులు ఇస్తున్న ఎమ్మెల్యే జారే

అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 23: మండలంలో సోమవారం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పర్యటించారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు వారి ఇళ్ల వద్ద చెక్కులను అందజేశారు. స్థానిక గిరిజన బాలికల గురుకుల కళాశాలను సందర్శించారు. తహసీల్దార్ జగదీశ్వర్ ప్రసాద్ పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

పాల్వంచ రూరల్, సెప్టెంబర్ 23: మండలంలోని ముర్రేడు వాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టణ ఎస్సై సుమన్ సోమవారం పట్టుకుని కేసు నమోదు చేశారు. ట్రాక్టర్‌ను తహసీల్ కార్యాలయానికి తరలించారు.

కారుణ్య నియామక పత్రాలు అందజేత

రామవరం, సెప్టెంబర్ 23: సింగరేణి కొత్తగూడెం ఏరియాలో మెడికల్ ఇన్‌వాలిడేషన్ అయిన కార్మికులకు బదులుగా వారి సంతానానికి కారుణ్య నియామక పత్రాలను సోమవారం ఏరియా జీఎం శాలెంరాజు అందజేశారు.

'బతుకమ్మ'కు రావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం

చండ్రుగొండ, సెప్టెంబర్ 23: బతుకమ్మ సంబురాలకు రావాలంటూ ఎమ్మెల్యే జారె ఆదినారాయణను మండలంలోని బెండాలపాడు గ్రామ ఆదివాసీ మహిళలు సోమవారం ఆహ్వానించారు. బతుకమ్మ కమిటీ సభ్యులు కొడెం తిరుపతమ్మ, కారం శివలలిత, మల్లం విస్తారమ్మ, సున్నం నాగరత్నం, పద్దం సుభద్ర పాల్గొన్నారు.

ఆక్రమణదారులపై కేసుకు వినతి

దమ్మపేట, సెప్టెంబర్ 23: స్థానిక ఆదివాసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ స్థలాన్ని ఆక్రమించిన వారిపై వ్యక్తులపై కేసు నమోదు చేయాలని కోరుతూ శిక్షించాలని ఆదివాసీ సంఘం నాయకులు సోమవారం సోమవారం ఎస్సై సాయికిషోర్‌రెడ్డికి, తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు.

భారీగా పట్టుబడిన గంజాయి!

భద్రాచలం/సారపాక, సెప్టెంబర్ 23 : భద్రాచలం, బూర్గంపహాడ్ మండలాల్లో గంజాయి భారీగా పట్టుబడింది. రెండు కార్లలో గంజాయిని తరలిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు సోమవారం భద్రాచలం ఎక్సైజ్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. అయితే పట్టుబడిన గంజాయి భారీ మొత్తంలో ఉన్నట్లు సమాచారం.

సర్వీస్ నుంచి ఎఫ్‌డీవో తొలగింపు

ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 23: ఇల్లెందు ఎఫ్‌డీవో వెంకన్నను సర్వీస్ నుంచి తొలగిస్తూ (డిస్మిస్) ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డోబ్రియల్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. 2016–18 సంవత్సరంలో ఇల్లెందు ఎఫ్ఆర్‌వోగా ఎఫ్‌డీవో వెంకన్న పనిచేశారు. ఆ కాలంలో పూసపల్లి గ్రామంలోని 33 హెక్టార్ల(82 ఎకరాలలో) కొందరికి లబ్ధి చేకూరేలా అక్రమాలకు తెర తీశారు. ఈ నేపథ్యంలోనే ఆయనను సర్వీస్ నుంచి పూర్తిగా తొలగిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

అర్హులకు సంక్షేమ పథకాలు అందాలి

ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్‌రాజ్

భద్రాచలం, సెప్టెంబర్ 23: ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన గిరిజన కుటుంబాలకు అందేలా ఐటీడీఏ అధికారులు కృషి చేయాలని భద్రాచలం ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్‌రాజ్ అన్నారు. సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో ఆయన అర్జీలను స్వీకరించారు. తన పరిధిలో సమస్యలను వెంటనే పరిష్కరించి మిగిలిన వాటిని అధికారులకు పంపి పరిష్కరించేలా చూడాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించడమే ఐటీడీఏ లక్ష్యమన్నారు. గిరిజన దర్బార్‌లో వచ్చిన అర్జీలు ఆన్‌లైన్ చేయించి ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేసి ప్రతి గిరిజన కుటుంబానికి విడతల వారీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏపీవో పవర్ మునీర్‌పాషా, మేనేజర్ ఆదినారాయణ, కొండరెడ్ల విభాగం అధికారి నరేష్‌కుమార్, ఉద్యానవనాధికారి ఉదయ్, జీసీసీ బాలు, హెచ్ఈవో లింగానాయక్, డీఎస్‌వో ప్రభాకర్‌రావు, గురుకులం ఏవో నరేందర్, ట్రైబల్ వెల్ఫేర్ ఏవో ప్రమీలబాయి, మిషన్ భగీరథ ఏఈ శ్రీనివాసరావు, ఇంజినీరింగ్ భద్రమ్మ, ఎస్‌డీసీ ముదిరాజ్, ఆర్‌వోఎఫ్ఆర్ స్వాతి పాల్గొన్నారు.

గిరిజన దర్బార్‌లో అర్జీలను స్వీకరిస్తున్న ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్‌రాజ్

లేబర్‌పై కోడ్ కత్తి

సారపాక ఐటీసీ పరిశ్రమ గేటు వద్ద కోడ్ ప్రతులను దహనం చేస్తున్న నాయకులు

ఇల్లెందు రూరల్: ధర్నా చేస్తున్న కార్మికులు

అశ్వారావుపేట టౌన్: లేబర్ కోడ్ ప్రతులను తగలబెడుతున్న కార్మికులు

లేబర్ కోడ్..! కార్మిక వర్గంలో ఇప్పుడు ప్రధానంగా చర్చ సాగుతున్నది దీని గురించే. కొన్నేళ్ల క్రితం వీటిని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చింది. 'ఈ లేబర్ కోడ్.. తమ మెడపై కత్తిలాగా వేలాడుతున్నదని కార్మికులు భయాందోళనతో ఉన్నారు. ఇది అమలులోకి వస్తే.. కార్మికులు సంఘాలు పెట్టుకునేందుకు వీలుండదు. సమస్యలను పరిష్కరించాలంటూ సమ్మెకు దిగితే యాజమాన్యాలు ఊరుకోవు. జీతభత్యాలపై డిమాండ్ చేయడం కుదరదు. ఒక్క మాటలో చెప్పాలంటే.. కార్మికులు, తమ యాజమాన్యాల కింద కట్టు బానిసల్లాగా బతకాల్సిందే. అందుకే, ఈ లేబర్ కోడ్‌ను వ్యతిరేకిస్తూ జండాలకు, అజండాలకు అతీతంగా అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మికులు సోమవారం వీధుల్లోకొచ్చారు. లేబర్ కోడ్ ప్రతులను తగలబెట్టారు. తహసీల్, కార్మిక శాఖ కార్యాలయాల వద్ద ధర్నాలు చేశారు. – 'నమస్తే' నెట్‌వర్క్

'పొట్టి శ్రీరాములు' పేరు తొలగించొద్దు

కొత్తగూడెం టౌన్: కలెక్టరేట్ ఎదుట నిరసన

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 23: తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు తొలగించొద్దని డిమాండ్ చేస్తూ ఆర్యవైశ్యులు సోమవారం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ఆందోళనకు దిగారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు, కలెక్టరేట్ అధికారికి వినతి పత్రాలు ఇచ్చారు. నాయకులు దారా రమేష్, పెండ్యాల విజయభాస్కర్, ఎలుగూరి నగేష్ కుమార్, చీమకుర్తి తాతా శ్రీనివాస్, దారా యుగంధర్, పెండ్యాల ప్రసాద్‌రావు పాల్గొన్నారు.

అశ్వారావుపేట, సెప్టెంబర్ 23: పేరు మార్చొద్దని ప్రభుత్వాన్ని కోరుతూ తహసీల్దార్ పి.కృష్ణ ప్రసాద్‌కు ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు శీమకుర్తి శ్రీనివాసరావు సోమవారం వినతిపత్రం ఇచ్చారు. బాధ్యులు కె.ఉమామహేశ్వరరావు, ఎస్.సుబ్బారావు, జె.శ్రీరామ్మూర్తి, టి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

టెన్నిస్ విజేతలకు బహుమతులు

పాల్వంచ రూరల్, సెప్టెంబర్ 23: పట్టణంలోని శ్రీనివాస కాలనీలో టెన్నిస్ టోర్నమెంట్ ఆదివారం రాత్రి ముగిసింది. విజేతలకు బహుమతులను ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అందించారు. జిల్లా టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ యుగంధర్ రెడ్డి పాల్గొన్నారు.

శిక్షణ ప్రారంభం

పాల్వంచ రూరల్, సెప్టెంబర్ 23: మండలంలోని తోగ్గూడెం భగీరథ వాటర్ గ్రిడ్‌లో మంచినీటి సరఫరా సహాయకులకు నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి ప్రారంభించారు. భగీరథ ఇంట్రా ఏఈ నీలావతి, ఎంపీవో నారాయణ, ఏపీవో రంగా, ఐకేపీ రాంబాబు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

పాల్వంచ రూరల్, సెప్టెంబర్ 23: మావోయిస్టు పార్టీ వారోత్సవాల నేపథ్యంలో సందర్భంగా రూరల్ పోలీసులు సోమవారం ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో మండలంలోని ఉల్వనూరు పరిసర ప్రాంతాల్లో వాహనాలను తనిఖీ చేశారున. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని డ్రైవర్లను కోరారు.

ఐటీఐలో ప్రవేశానికి ఆహ్వానం

కొత్తగూడెం ఎడ్యకేషన్, సెప్టెంబర్ 23: కొత్తగూడెంలోని ప్రభుత్వ ఐటీఐలో ప్రవేశానికి ఈ నెల 28వ తేదీ నాటికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జి.రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. 8, 10వ తరగతి ఉత్తీర్ణులై, 14 సంవత్సరాలు నిండిన విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు.

ప్రభాత్ నగర్‌లో 'స్వచ్ఛతా హీ సేవ'

పాల్వంచ రూరల్, సెప్టెంబర్ 23: మండలంలోని గుత్తికోయల గ్రామమైన ప్రభాత్‌నగర్ (పాండురంగాపురం) లోఅధికారులు సోమవారం స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

సింగరేణిలో స్వచ్ఛత కార్యక్రమం

మొక్కలు నాటుతున్న సింగరేణి అధికారులు

మణుగూరు టౌన్, సెప్టెంబర్ 23: సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తున్న స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 4.0 కార్యక్రమంలో భాగంగా మణుగూరు ఓసీలో సోమవారం ఏరియా జీఎం దుర్గం రాంచందర్ మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సెప్టెంబర్ 30 వరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో పచ్చదనం పరిశుభ్రత చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు శ్యాంసుందర్, వెంకటేశ్వర్లు, వెంకట రామారావు, శ్రీనివాసచారి పాల్గొన్నారు.

సంక్షిప్తం

ఎస్సైకి సన్మానం

అశ్వారావుపేట, సెప్టెంబర్ 23: అశ్వారావుపేట కొత్త ఎస్సై యయాతి రాజును మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, బీఆర్ఎస్ నాయకులు యూఎస్ ప్రకాశ్‌రావు, సత్యవరపు సంపూర్ణ సోమవారం సన్మానించి జ్ఞాపిక అందజేశారు. నాయకులు తాడేపల్లి రవి, మందపాటి రాజమోహన్‌రెడ్డి, జుజ్జూరపు శ్రీరామ్మూర్తి, నారం రాజశేఖర్, నక్కా రాంబాబు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ములకలపల్లి, సెప్టెంబర్ 23: ఎస్సీ నుంచి ఇటీవల ప్రశంసాపత్రం, రివార్డ్ అందుకున్న ఎస్సై రాజశేఖర్‌ను మండల మున్నూరుకాపు సంఘం నాయకులు సోమవారం సన్మానించారు. శ్రీరాములు నాగేశ్వరరావు, మేకల వెంకన్న, పుష్పాల చందర్‌రావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత శుభ్రతపై అవగాహన

దమ్మపేట, సెప్టెంబర్ 23: పోషణ మాసోత్సవాల్లో భాగంగా పెద్దగొల్లగూడెంలో బాలికలకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై ఐసీడీఎస్ అధికారులు అవగాహన కల్పించారు. ఏసీడీపీవో సీతారాములు, సూపర్‌వైజర్ శ్రీదేవి, జిల్లా పిల్లల సంరక్షణాధికారి బాబు, చైల్డ్ లైన్ సభ్యులు బాలరాజు, ఎంఎల్‌హెచ్‌పీ అమూల్య, ఉపాధ్యాయులు పెంటయ్య, భావన పాల్గొన్నారు.

పండగ ఇన్సెంటివ్ ఇవ్వాలి

పాల్వంచ రూరల్, సెప్టెంబర్ 23: విద్యుత్ ఉద్యోగులకు, ఆర్టీజన్‌లకు దసరా సందర్భంగా 15 రోజుల ఇన్సెంటివ్ ఇవ్వాలని హెచ్–142 యూనియన్ రాష్ట్ర నాయకుడు కెవి.రామారావు కోరారు. కేటీపీఎస్ కాంప్లెక్స్‌లో సోమవారం కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు సత్యరాజ్, స్టీవెన్, వెంకటేశ్వర్లు, షేక్ సయ్యద్, నాగభూషణం, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన అధికారులు

ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 23: సీహెచ్‌పీ మహబూబాబాద్ చెక్‌పోస్ట్ వద్ద సింగరేణి ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ సోమవారం మొక్కలు నాటారు. అధికారులు బొల్లం వెంకటేశ్వర్లు, రవికుమార్, మోహన్‌రావు, ధనుంజయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటి నంబర్లు కేటాయించాలి

ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 23: గుడిసెవాసులకు ఇంటి నంబర్లను కేటాయించాలని కోరుతూ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి సీపీఎం నాయకులు నభి, ధరావత్ రాందాస్ సోమవారం ఇల్లెందులో వినతిపత్రం ఇచ్చారు. సుజాత, సంతోష్, కోటమ్మ, లీలారాణి, వెంకన్న పాల్గొన్నారు.

బాలిక అదృశ్యం

అశ్వారావుపేట, సెప్టెంబర్ 23: బాలిక అదృశ్యంపై కేసు నమోదైంది. మండలంలోని ఒక గ్రామానికి చెందిన బాలిక(16) ఆదివారం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు అన్నిచోట్ల వెతికినప్పటికీ, ఆరా తీసినప్పటికీ ఆచూకీ దొరకలేదు. బాలిక తండ్రి ఫిర్యాదుతోఎస్సై యయాతి రాజు కేసు నమోదు చేశారు. దర్యాప్తు జరుపుతున్నారు.

పాల్వంచ మండలంలో యువతి..

పాల్వంచ రూరల్, సెప్టెంబర్ 23: యువతి అదృశ్యంపై కేసు నమోదైంది. మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువతి(19) ఆదివారం రాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయింది. బంధువుల ఇండ్లలో గాలించినప్పటికీ ఆచూకీ దొరకలేదు. ఆమె తండ్రి ఫిర్యాదుతో రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

మాజీ సర్పంచ్ భర్త హత్య

లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 23: మండలంలోని గండ్రబంధం గ్రామంలో నివాసం ఉంటున్న ఉమ్మడి పంచాయతీ బంగారుచెలక మాజీ సర్పంచ్ తాటి రాధ భర్త తాటి వెంకటేశ్వర్లు(50)ను సోమవారం గొత్తికోయలు కొట్టి చంపినట్లు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వారు తెలిపిన వివరాలు.. రోజులాగానే వెంకటేశ్వర్లు సోమవారం గొత్తికోయ గుంపు మీదుగా తన పొలాల్లోకి వెళ్లారు. ఆయన ఇంటికి రాకపోవడంతో కుటుంబీకులు పొలాల వద్దకు వెళ్లారు, అక్కడ ఆయన కనిపించలేదు. కొందరు గొత్తికోయలు ఇచ్చిన సమాచారంతో గొత్తికోయ గుంపులో వెతికారు. ఒకచోట వెంకటేశ్వర్లు మృతదేహం కనిపించింది. శరీరంపై గాయాలున్నాయి. ఆయనను మీరే చంపారంటూ అక్కడి గొత్తికోయలతో కుటుంబీకులు, గ్రామస్తులు గొడవకు దిగారు. లక్ష్మీదేవిపల్లి పోలీసులు అక్కడకు చేరుకుని విచారణ చేపట్టారు. వెంకటేశ్వర్లుకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్

టేకులపల్లి, సెప్టెంబర్ 23: సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్ ప్రకటన.. ఏఐటీయూసీ కృషి ఫలితమేనని జిల్లా కార్యదర్శి దేవరకొండ శంకర్ అన్నారు. మండలంలోని సింగరేణి కాలనీలో సోమవారం కాంట్రాక్ట్ కార్మికుల సమావేశంతో మాట్లాడారు. సింగరేణి వ్యాప్తంగా సుమారు 30వేల మందికి బోనస్ అందుతుందని చెప్పారు. నాయకులు సిహెచ్.శివయ్య, గుగులోత్ రాంచందర్, జాటోత్ భోజ్య, సూర్య, సోమయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

27 నుంచి ఎన్‌జేఎంలకు శిక్షణ

అశ్వారావుపేట, సెప్టెంబర్ 23: తాగునీటి సరఫరాలో పారదర్శకత, నిర్వహణపై నల్ జల్ మిత్ర(ఎన్‌జేఎం)లకు ఈ నెల 27 నుంచి శిక్షణ ఉంటుందని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడుతూ.. 30 పంచాయతీల్లోని 30 మంది తాగునీటి సహాయకులను గుర్తించి శిక్షణ ఇస్తామన్నారు.

భర్త కనిపించడం లేదని ఫిర్యాదు

పాల్వంచ రూరల్, సెప్టెంబర్ 23: తన భర్త కనిపించడం లేదని పోలీసులకు ఓ మహిళ ఫిర్యాదు చేసింది. మండలంలోని రేపల్లెవాడకు చెందిన గంగుల తిరుపతయ్య, ఈ నెల 16న వినాయక నిమజ్జనానికి వెళ్లి తిరిగి రాలేదని ఆయన భార్య కౌసల్య సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

భద్రాద్రి రామయ్యకు ముత్తంగి అలంకరణ

స్వామివారికి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

భద్రాచలం, సెప్టెంబర్ 23: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో సోమవారం అంతరాలయంలోని మూలవరులకు హైదరాబాద్‌కు చెందిన భక్తులు రూ.30 లక్షలతో తయారు చేయించి సమర్పించిన ముత్యాలు పొదిగిన ప్రత్యేక గొడుగులను అర్చకులు స్వామివారికి ధరింపచేశారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి బేడా మండపంలో నిత్యకల్యాణాన్ని జరిపారు.

భద్రాద్రిలో ప్రసాదాల శాంపిళ్ల సేకరణ

ప్రసాదాన్ని తనిఖీ చేస్తున్న ఫుడ్ ఇన్‌స్పెక్టర్

భద్రాచలం, సెప్టెంబర్ 23 : భద్రాద్రి రామాలయంలో ప్రసాదాల నాణ్యత పరిశీలన కోసం ఆహార తనిఖీ అధికారులు సోమవారం శాంపిళ్లు సేకరించారు. శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రసాదాలు, అన్నదానాల నాణ్యతకు సంబంధించి ఆలయ ఈవో రమాదేవి ఇటీవల ఆహార తనిఖీ అధికారులకు లేఖ రాశారు. అయితే సోమవారం అధికారుల బృందం ఆలయానికి చేరుకుని రామయ్య ప్రసాదాలకు వినియోగించే సరుకులు, అన్నదానానికి ఉపయోగించే సరుకుల శాంపిళ్లను సేకరించారు. వాటిని ల్యాబ్‌లో పరీక్షించేందుకు తీసుకెళ్లినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

పాఠశాల తనిఖీ

పిల్లలతో బోర్డుపై రాయిస్తున్న డీఈవో

టేకులపల్లి, సెప్టెంబర్ 23: మండలంలోని బొమ్మనపల్లి మండల పరిషత్ పాఠశాలను డీఈవో వెంకటేశ్వరచారి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులను, ప్రశ్నాపత్రాలను, రిజిస్టర్లను, రికార్డులను పరిశీలించారు. నాలుగోతరగతి పిల్లలతో డివిజన్‌ను బోర్డుపై చేయించి సంతృప్తి వ్యక్తం చేశారు. హెచ్ఎం జ్యోతిరాణి తదితరులు పాల్గొన్నారు.

చిన్నారిని సన్మానించిన వనజీవి రామయ్య



చిన్నారిని అభినందిస్తున్న వనజీవి రామయ్య

చుంచుపల్లి, సెప్టెంబర్ 23: మండలానికి చెందిన ప్రకృతి ప్రేమికుడైన చిన్నారి మూడ్ విశ్వామిత్ర చౌహాన్‌ను పద్మశ్రీ వనజీవి రామయ్య దంపతులు.. ఖమ్మం రూరల్ మండలంలోని తమ నివాసానికి సోమవారం పిలిపించుకున్నారు. తన ఇంటి ఆవరణలో ఆ చిన్నారితో మొక్క నాటించారు. ఆ తర్వాత శాలువా కప్పి సన్మానించి, అభినందించి ఆశీర్వదించారు.

స్కూల్ జోనల్ గేమ్స్ ప్రారంభం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూనంనేని

చుంచుపల్లి, సెప్టెంబర్ 23: క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి ఉపయోగపడతాయని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మండలంలోని రుద్రంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం 68వ స్కూల్ జోనల్ గేమ్స్‌ను ప్రారంభించారు. డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, ఎంఈవో, ఎంఆర్‌వో, సీఐ, ఎన్జీఎఫ్ నరేష్ కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతోపాటు ఆటలకూ ప్రాధాన్యమివ్వాలని కోరారు. తొలి రోజు అండర్–17 బాలబాలికలకు పోటీలు జరిగాయి.

వృక్ష మిత్రులకు శిక్షణ

అశ్వారావుపేట, సెప్టెంబర్ 23: కొబ్బరి బోర్డు సహకారంతో వృక్ష మిత్రులకు స్థానిక వ్యవసాయ కళాశాలలో సోమవారం శిక్షణా కార్యక్రమం జరిగింది. కొబ్బరి సాగుపై వ్యవసాయ శాఖ సహాయ సంచాలకుడు పి.రవి కుమార్ వివరించారు. అసోసియేట్ డీన్ డాక్టర్ జె.హేమంత్ కుమార్, ఏవో శివరామ్ ప్రసాద్, ప్రొఫెసర్లు డాక్టర్ కె.శిరీష, డాక్టర్ జి.గోపాల కృష్ణమూర్తి, డాక్టర్ టి.శ్రవణ్ కుమార్, డాక్టర్ ఐవీఎస్ రెడ్డి, డాక్టర్ ఆర్.రమేష్, రఘు, శ్రీను పాల్గొన్నారు.

ఏపీ ప్రభుత్వానికి తాళ్లూరి రూ.25లక్షల విరాళం

సారపాక, సెప్టెంబర్ 23: ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల వరదలు సంభవించడంతో ఏపీ ప్రభుత్వానికి రూ.25లక్షల విరాళాన్ని తాళ్లూరి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ తాళ్ల